



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 24 , 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఎలక్టోరల్ బాండ్ల వెనుక ట్యాపింగ్ ముడి?

**బీఆర్ఎస్‌కు కోట్ల రూపాయలు ఎలా వచ్చాయనే కోణంలో విచారణ**

**మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏడు గంటలపాటు ప్రశ్నించిన సిట్**

**పారిశ్రామికవేత్తల వాంగ్మూలాల ఆధారంగా కీలక ప్రశ్నలు**

**వార్‌రూమ్స్ పేరిట అక్రమ నిఘాపై ఫోకస్**

**అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని ప్రకటన**

హైదరాబాద్, జనవరి 23: బీఆర్ఎస్ పార్టీకి భారీగా వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల వెనుక అక్రమ ఫోన్ ట్యాపింగ్ పాత్ర ఉందా అనే కోణంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ ముమ్మరం చేసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం పదకొండు గంటలకు సిట్ కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్‌ను సాయంత్రం ఆరు గంటల వరకు దాదాపు ఏడు గంటలపాటు విచారించారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి, వారి కాల్ రికార్డుల ఆధారంగా బెదిరింపులకు పాల్పడి పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు తెప్పించారా అనే అంశంపై సిట్ ప్రధానంగా ప్రశ్నలు సంధించింది. ఎన్నికల సమయంలో 'వార్‌రూమ్స్' పేరిట అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారన్న విషయంపైనా కేటీఆర్‌ను నిలదీసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రైవేటు వ్యక్తి అయిన ఓ చానల్ ఎండీ శ్రవణ్‌రావు పాత్రపై కూడా ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. అనధికారికంగా ఫోన్లు ట్యాప్ చేయడం, ఆ సమాచారాన్ని ఉపయోగించి

- మిగతా 2వ పేజీలో





## మధురాంతకంలో మోదీ భారీ సభ

- తమిళనాడు ఎన్డీయేతోనే : ప్రధాని
- ఎన్డీయే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పిలుపు
- ఎన్డీయేలో ఐక్యత ప్రదర్శన
- రాష్ట్రవ్యాప్తంగా శ్రేణుల్లో ఉత్సాహం
- ఎన్డీయేపై ప్రజల విశ్వాసం

2లో

## ట్రంప్ అబద్ధాల్ని ఎండగట్టిన ఇరాన్

- 800 ఉరిశిక్షల వాదనకు తీవ్ర ఖండించిన ఇరాన్
- మరణశిక్షల నిర్ణయమే లేదని ప్రకటన
- అరెస్టుల సంఖ్యపై స్పష్టత
- తప్పుదారి పట్టించే ప్రచారం వద్దు
- రాజకీయ లాభాల కోసమే వ్యాఖ్యలు





## ప్రపంచంలో రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

- టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2025 వెల్లడి
- 10 కిలోమీటర్లకు 36 నిమిషాలు
- ఏటా 168 గంటలు ట్రాఫిక్‌లోనే
- సగటు వాహన వేగం 13.9 కి.మీ మాత్రమే
- భారత్ నుంచి ఇతర నగరాల ర్యాంకులు



## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి:

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

2లో



## సోలార్' స్కామ్ రూ.500 కోట్లు

- సీఎం బావమరిదికి సిరులగనిగా సింగరేణి
- జిలెటిన్ స్టిక్స్ కొనుగోలు, ఓబీ టెండర్లలోనూ అవకతవకలు
- సింగరేణి కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్ లేఖ

2లో

# దర్యాప్తు పేరుతో దుష్ప్రచారం



- సిట్ వైఖరిని ఎండగట్టిన కేటీఆర్
- హీరోయిన్ల పేర్లతో క్యారెక్టర్ అసాసినేషన్
- ప్రశ్నిస్తే సమాధానం లేదు.. దొంగలకు రక్షణ-ప్రతిపక్షానికి సిట్‌లు

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపాయి. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తాను అడిగిన సూటి ప్రశ్నలకు సిట్ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని, "నీళ్లు నమిలారు" అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండేళ్లుగా సాగుతున్న దర్యాప్తు పేరు మీద ప్రభుత్వం కాలక్షేప రాజకీయాలు చేస్తోందని, తమ పార్టీ నేతల వ్యక్తిత్వ హననం చేయడమే లక్ష్యంగా లీకుల మీద లీకులు

- మిగతా 2వ పేజీలో



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సజ్జనార్ నోటీసులు

**ఆధారాలివ్వకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరిక**

- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ చీఫ్ సజ్జనార్ నోటీసు
- తనపై ఏడు క్రిమినల్ కేసులున్నాయన్న ఆరోపణలపై తీవ్ర స్పందన
- 2రోజుల్లో ఆధారాలు సమర్పించాలని ఆదేశం
- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక
- విచారణను అడ్డుకునేందుకే నిరాధార ఆరోపణలని నోటీసులో పేర్కొన్న సజ్జనార్

# దర్యాప్తు పేరుతో దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. సిట్ విచారణలో తాను పూర్తి సహకారం అందించానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒక బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా చట్టానికి లోబడి వ్యవహరిస్తామని, ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని అన్నారు. అయితే విచారణ పేరిట జరుగుతున్న దుష్ప్రచారం, అసత్య వార్తలపై తాము మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. ముఖ్యంగా హీరోయిన్ల పేర్లతో తమపై దుష్ప్రచారం జరిగిన విషయాన్ని సూటిగా సిట్ అధికారులను ప్రశ్నించానని చెప్పారు. "హీరోయిన్ల పేర్లతో మీడియాకు లీకులు ఇచ్చింది మీరేనా? అవి నిజమా కాదా?" అని అడిగితే, అలాంటి వార్తలు తాము మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారని వివరించారు. మీడియాకు కూడా తప్పుడు వార్తలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని కేటీఆర్ అన్నారు. తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని, ఇలాంటి దుష్ప్రచారంతో వ్యక్తిగత జీవితాలను దెబ్బతీయొద్దని కోరారు. ప్రభుత్వం తన రెండేళ్ల అసమర్థ పాలన, వైఫల్యాలు, అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి "కథాచిత్రాలు" నడుపుతోందని ఎద్దేవా చేశారు. అసలు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేయడమే ఈ లీకుల రాజకీయాల వెనుక ఉద్దేశమని ఆయన విమర్శించారు.

విచారణ సందర్భంగా "ఇప్పుడు కూడా మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయా?" అని సిట్‌ను ప్రశ్నించానని కేటీఆర్ వెల్లడించారు. ఆ ప్రశ్నకు కూడా స్పష్టమైన సమాధానం రాలేదని, అధికారులు మాట దాటవేసే ప్రయత్నం చేశారని చెప్పారు. కొన్ని పేర్లు చెప్పి "వాళ్లు తెలుసా?" అని అడిగిందే అడిగి, తిప్పితిప్పి ప్రశ్నలు వేసి చిరాకు పెట్టారని ఆరోపించారు. అసలు కేసు సారాంశంపై కాకుండా, అనవసర ప్రశ్నలతో విచారణను సాగించడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## సోలార్' స్కామ్ రూ.500 కోట్లు

హైదరాబాద్ : 'సింగరేణి సంస్థ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మూడు సోలార్ పవర్ ప్లాంట్లలో దాదాపు రూ.500 కోట్ల కుంభకోణం జరిగింది. ఈ కాంట్రాక్టులను అస్మదీయులకు కట్టబెడుతున్నారు. ఎంఎస్ఎంఈలు పాల్గొనకుండా ఉండేందుకు 107 మెగావాట్లకు సింగిల్ టెండర్ పిలిచారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన అడ్డుపెట్టి రూ.250 కోట్లు అదనంగా చెల్లించేలా తమకు అనుకూలంగా ఉండే గిల్టీ పవర్ లిమిటెడ్ అనే సంస్థకు కట్టబెట్టారు. ఒక్కో మెగావాట్‌కు రూ. 3 కోట్ల నుంచి రూ.3.10 కోట్ల వ్యయం అయ్యే వాటిని మెగావాట్‌కు అదనంగా రెండు కోట్లు చెల్లిస్తున్నారు'అని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. 'సింగరేణి భూముల్లో ఏర్పాటయ్యే ఈ సోలార్ పవర్ ప్లాంట్లకు ఒక్కో మెగావాట్‌కు రూ.5.4 కోట్లు సింగరేణి సంస్థ.. సదరు కాంట్రాక్టర్‌కు చెల్లిస్తుంది. రామగుండం కేంద్రంగా కుంభకోణం జరిగింది. 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటుకు సంబంధించిన మరో కుంభకోణంలో రూ.480 కోట్లకు అనుకూలమైన వారికి టెండరు కట్టబెట్టారు. రెండు కుంభకోణాల్లోనూ రూ.250 కోట్ల చొప్పున మొత్తం రూ.500 కోట్లు చేతులు మారాయి. శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగే సమీక్ష సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈ టెండర్ల బాగోతంపై విచారణ జరపాలి'అని శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు కోరారు.

### కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి:

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

## ప్రపంచంలో రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

ట్రాఫిక్ రద్దీ విషయంలో బెంగళూరు మరోసారి ప్రతికూల రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు నిలిచిందని నెదర్లాండ్స్‌కు చెందిన ప్రముఖ లొకేషన్ టెక్నాలజీ సంస్థ టామ్‌టామ్ (ఽశీమిశీఎ) విడుదల చేసిన ట్రాఫిక్ ఇండెక్స్ 2025 నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో మెక్సికో సిటీ తొలి స్థానంలో నిలవగా, ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ హబ్‌గా, వేగంగా విస్తరిస్తున్న మెట్రో నగరంగా పేరుగాంచిన బెంగళూరు, ట్రాఫిక్ సమస్యలతో మాత్రం దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా తీవ్ర విమర్శలకు గురవుతోంది. నివేదిక ప్రకారం, 2025లో బెంగళూరు నగరంలో 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సగటున 36 నిమిషాల 9 సెకన్ల సమయం పట్టింది. ఇది 2024తో పోలిస్తే 2 నిమిషాల 4 సెకన్లు ఎక్కువ కావడం గమనార్హం. అంటే నగరంలో వాహనాల సంఖ్య పెరుగుతుండటంతో పాటు, రోడ్డు మౌలిక వసతులు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థలు ఆ వేగానికి అనుగుణంగా అభివృద్ధి చెందలేకపోతున్నాయన్నది స్పష్టంగా కనిపిస్తోంది. రోజు రోజుకు పెరుగుతున్న ఐటీ ఉద్యోగులు, ప్రైవేట్ వాహనాలు, నిర్మాణ పనులు ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. రద్దీ సమయాల్లో బెంగళూరు వాహనదారులు ఏటా సగటున 168 గంటలు ట్రాఫిక్‌లోనే గడుపుతున్నారని టామ్‌టామ్ నివేదిక పేర్కొంది. ఇది దాదాపు 7 రోజులకు సమానం. 2024తో పోలిస్తే ఇది సుమారు 13 గంటలు ఎక్కువ కావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఉద్యోగానికి వెళ్లే వారు, విద్యార్థులు, వ్యాపారులు రోజూ గంటల కొద్దీ ట్రాఫిక్‌లో చిక్కుకుని సమయంతో పాటు శారీరక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దీనివల్ల ఉత్పాదకత తగ్గడమే కాకుండా, ఇంధన వ్యయం, కాలుష్యం కూడా పెరుగుతున్నాయి. ఖగత కొన్ని సంవత్సరాలుగా బెంగళూరు ట్రాఫిక్ పరిస్థితి క్రమంగా దిగజారుతోంది. 2023లో ప్రపంచ రద్దీ నగరాల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న బెంగళూరు, 2024లో మూడో స్థానానికి చేరింది. 2025 నాటికి రెండో స్థానానికి ఎగబాకడం (లేదా దిగజారడం) నగరంలో పరిస్థితి మరింత చేదుగా మారుతున్నదని సూచిస్తోంది. రద్దీ వేళల్లో బెంగళూరు నగరంలో సగటు వాహన వేగం గంటకు కేవలం 13.9 కిలోమీటర్లకు పడిపోయిందని నివేదిక తెలిపింది.

# మునుగోడు తరహాలోనే వైన్స్ లు ఒంటిగంటకే తెరవాలి
# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యేలపై మహిళల ఒత్తిడి!

### ఉదయం పూట తాగి డబ్బు" ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని మహిళల ఆవేదన.!

### భువనగిరి, ఆలేరు, నకిరేకల్ నియోజకవర్గాలలో వైన్స్‌ల సమయం పై రోడ్డు ఎక్కనున్న మహిళలు.!





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ విషయంలో తన పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మద్యం షాపుల వేళలపై ఆయన కఠిన ఆదేశాలు జారీ చేశారు ముఖ్యంగా మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం షాపులు తెరవాలని సాయంత్రం 6 గంటల తర్వాతే పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు ఉదయాన్నే మద్యం విక్రయించి సామాన్యుల కుటుంబాలను చిన్న భిన్నం చేయొద్దని నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు తప్పదని వ్యాపారులను హెచ్చరించారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల వేళలు మార్పులు జరగడంతో మహిళలు, మహిళా సంఘాల నేతలు సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు తరహాలోనే మద్యం షాపులు ఒంటిగంటకే తెరవాలి అని, సెట్టింగ్ పర్మిషన్ 6 గంటలకు అనుమతి ఇవ్వాలని ఉదయం పూట తాగి డబ్బు, ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని మునుగోడు తరహాలోనే మద్యం ఒంటి గంటకే తెరవాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యేలపై మహిళ నేతలు, మహిళ సంఘాలు, ఒత్తిడి తెస్తున్న విషయం తెలుస్తుంది. భువనగిరి, ఆలేరు, నకిరేకల్ నియోజకవర్గాలలో మద్యం షాపుల వేళలు మార్చాలని త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు జరగవచ్చని పలువురు భావిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ విషయంలో పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాకే ఆదర్శంగా నిలవనున్నారు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కూడా మద్యం షాపుల వేళలు మార్చాలని మహిళలు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీసుకొని మద్యం షాపుల వేళలపై మహిళలు పోరుబాట పట్టక తప్పదని పలువురు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**

# వసంత పంచమి సందర్భంగా వి.టి నగర్ హై స్కూల్లో
# సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

### అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులకు పలుకల పంపిణీ చేసిన గ్రీష్మీ సాగర్

### వి.టి నగర్ హై స్కూల్ లో 10.వ తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసిన సాన్వి సాగర్







మాల్ వార్త మిర్రర్ ప్రతినిధి : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వి.టి నగర్ శాంతినికేతన్ హై స్కూల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గోడుకొండ్ల సర్పంచ్ కాషాగోని వెంకటయ్య– హేమలత సందుపట్ల లక్ష్మణ్ సాగర్– ప్రేమలత దంపతులు పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులకు సందుపట్ల లక్ష్మణ్ సాగర్ – ప్రేమలత దంపతుల కుమార్తెలు గ్రీష్మ సాగర్ చేతుల మీదుగా పలకలను పంపిణీ చేశారు, శాంతినికేతన్ హై స్కూల్ సాన్వి సాగర్ చేతుల మీదుగా 70 మంది 10.వ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమంలో వి.టి నగర్ హై స్కూల్ హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు అన్వర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మద్యం వద్దు... మైదానమే ముద్దు...
# గంజాయి వద్దు... గ్రౌండ్ మనకు హద్దు!

### తాజ్ పూర్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ (టి పి ఎల్) 2026 క్రికెట్ టోర్నమెంట్స్

### యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి: సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో " మద్యం వద్దు.. మైదానమే ముద్దు" గంజాయి వద్దు.. గ్రౌండ్ మనకు హద్దు" అనే నినాదంతో తాజ్ పూర్ గ్రామంలో ప్రీమియర్ లీగ్ (టి పి ఎల్ )2026 క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 24. 25. 26 జరిగే టోర్నమెంట్ నిర్వహించనున్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు





## స్వామి రామానంద తీర్థ ఇనిస్ట్యూట్ లో సర్పంచులకు 5 రోజుల శిక్షణ తరగతులు పూర్తి

### శిక్షణ సర్టిఫికెట్ అందుకున్న జైతురాం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా లో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులకు పోచంపల్లి లోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో తుర్కపల్లి మండలం లోని జేతురం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ శిక్షణలో అధికారుల సమక్షంలో సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది, సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎట్టి శిక్షణ కార్యక్రమం 5 సంవత్సరాల పాలనలో విధి, విధానాలు సర్పంచ్ కు ఉండాల్సిన బాధ్యతలు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు హక్కుల గురించి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఏవిధంగా ప్రజలకు సుభిక్షమైన పాలన అందించాలో ఇట్టి కార్యక్రమంలో నేర్పించడం జరిగింది చాలా అద్భుతమైన కార్యక్రమమిది నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులకు ఇదొక మంచి సవర్ణ అవకాశం ఇట్టి అవకాశాన్ని అందరు సద్విని చేసుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి, భువనగిరి, చౌటుప్పల్ డిఎల్పిఓ ప్రతాప్ నాయక్, తుర్కపల్లి మండల ఎంపీఓ వెంకటేశ్వర్లు మరియు వివిధ మండలాల ఎంపీ ఓలు ఎంపీడీవోలు జిల్లా పంచాయతీ అధికారులు మరియు సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



### ఎస్ వి ఎన్ ఎం హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి పట్టణ కేంద్రంలో హైదరాబాద్ హైవే పైన తాజ్ పూర్ గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేష్ ఎస్ వి ఎన్ ఎం హోటల్ ని ఘనంగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా చేయూత బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరయ్యారు, అనంతరం హోటల్ ప్రారంభానికి చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని హోటల్ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు



## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గుండగోని మధు, కత్తుల రాంబాబు

### బిసి ఉద్యమాన్ని శక్తివంతంగా ఐక్యంగా నడపాలి - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండగోని మధు గౌడ్, కత్తుల రాంబాబు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమాన్ని విజయవంతంగా నడపాలని, దానిని అత్యంత శక్తివంతంగా, ఐక్యంగా ముందుకు నడపాలని వారి ప్రధాన లక్ష్యాలైన 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాధికారం, సామాజిక న్యాయం వంటివి ఉద్యమం ద్వారానే సాధించాలని బిసి నాయకులు గుండగోని మధుకు తెలిపారు



## వసంత పంచమి సందర్భంగా మహంకాళి టెంపుల్ లో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

అంబర్ పేట్ వార్త మిర్రర్ ప్రతినిధి

అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారికి స్వీట్స్, పండ్లు పువ్వులు బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అనంతరం మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో రాపర్తి సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆలయ ప్రసాదాన్ని అందించారు

# రాయికల్ రేంజ్?లో కొనసాగుతున్న జంతు గణన

### మరో మూడు రోజుల పాటు సర్వే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23:

జగిత్యాల జిల్లా రాయికల్ అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణుల గణన ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. గడిచిన కొద్దిరోజులుగా జరుగుతున్న ఈ సర్వే మరో మూడు రోజుల పాటు నిరంతరాయంగా సాగనుంది.చివరి దశకు చేరుకున్న కసరత్తురాయికల్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని వివిధ విభాగాలుగా విభజించి, ప్రతి బీటులోనూ అటవీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన ప్రాంతాల్లో గణన పూర్తి కాగా, మిగిలిన దట్టమైన అటవీ ప్రాంతాల్లో మరో మూడు రోజుల పాటు ఈ లెక్కింపు కొనసాగనుంది. ముఖ్యమైన అంశాలు: పాదముద్రల సేకరణ: అడవిలోని వాగులు, వంకలు మరియు నీటి కుంటల సమీపంలో జంతువుల పాదముద్రలను సేకరిస్తున్నారు. టెక్నాలజీ వినియోగం: ప్రతి అడుగును మొబైల్ యాప్ ద్వారా రికార్డ్ చేస్తూ, డేటాను ఎప్పటికప్పుడు అప్?లోడ్ చేస్తున్నారు. వన్యప్రాణుల రక్షణ: జంతువుల సంతతి ఎంతవరకు పెరిగింది? వాటి ఆవాసాలకు ఏవైనా ఆటంకాలు ఉన్నాయా? అనే కోణంలో కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. రేంజ్ అధికారుల పర్యవేక్షణ: రాయికల్ అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ గణనను పర్యవేక్షిస్తున్నారు. మరో మూడు రోజుల్లో గణన మొత్తం పూర్తవుతుందని అన్నారు.




అధికారులు, సెక్షన్ ఆఫీసర్ నరేష్, విజయ్ కుమార్, బీట్ ఆఫీసర్, రత్నాకర్, ఎండి షేక్ పాషా, సంధ్యారాణి, బేస్ క్యాంప్, సుంగు, భూక్య తిరుపతి, మోతిలాల్, తెలిపారు. అడవిలోకి ఎవరూ అక్రమంగా ప్రవేశించకుండా, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని వారు అన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో రథ సప్తమి సూర్య జయంతి ఉత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23జగిత్యాల పట్టణం లోని సూర్య ధన్వంతరి దేవాలయములో రథ సప్తమి సూర్య జయంతి ఉత్సవం రెండవ రోజు వసంత పంచమి శుక్రవారం మాఘ మాసం శుక్ల పక్షం వసంత పంచమి ఉ.గం. 5.15 ని.ల ధనలక్ష్మి అమ్మ వారికి ఫల పంచామృతాభిషేకము ఉ.గం. 8.30 ని.లకు శ్రీ సూర్య ఆంజనేయ స్వామి ఉపాలయ ము నిర్మాణానికి భూమి పూజ ఉ.గం. 10.15 ని లకు ధనలక్ష్మి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకము ఉ.గం. 11 ని ల. కు 108 తామర పువ్వులతో అమ్మ వారికి ధనలక్ష్మి యాగం. ఉ.గం. 10.30 ని లకు కుంకుమ పూజ అనంతరం లక్కి డ్రా తీసి ముగ్గురు మాతలకు చీరలు ఇవ్వడం జరిగినది. తదనంతరం మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్?, ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్షి వద్ల గట్ట శంకర్, కోశాధికారి వద్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వద్లగట్ట గోపి, ధర్మకర్తలు వొడ్నాల లత, భారతాల గీత, సభ్యులు జయ శ్రీ, సుజాత, శ్రీ నిజ, రజిత, ప్రసన్న, హర్షిణి, జమున, భాగ్య లక్ష్మి, తిరుపతి, అర్చకులు ప్రణయ్? కుమార్?, నరేష్ తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినారాయణపురం మండల కేంద్రంలో సాగర సంఘం వద్ద తెలంగాణ రాష్ట్ర సగర సంగం నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నయాదాద్రి జిల్లా అధ్యక్షులు బూరుగుపల్లి నరసింహ సగర, మండల అధ్యక్షులు బాకారం వెంకటేశం సగర, భగీరథ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేశం సగర, వార్డ్ మెంబర్ బల్గూరి శివసాగర్, బాకారం శ్రీనుసగర, ఎదటి తిరుమలేశ సగర, గొల్లూరు చెన్నయ్య సగర, దోశర్ల బిక్షమయ్య సగర, చింతకింది మహేష్ , రాములు సగర మొదలైన వారు పాల్గొన్నారు




## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఎస్ పి ఎల్ ఫిలిం పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఫిలిం యాక్టర్ ఆదిత్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఎస్ పి ఎల్ ఫిలిం పోస్టర్ నీ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి కత్తుల రాంబాబు, తెలంగాణ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండగోని మధుగౌడ్, ప్రవీణ్ ఫిలిం పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు



### తాజ్ పూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ ఆహ్వానం - సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

### - బొల్లెపల్లి వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో రావాలని, బొల్లేపల్లి వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మండల వైద్య అధికారి డా, యామిని శృతి హాజరుకానున్నారు ఆరోగ్య పరీక్షలకు వచ్చే ప్రజలు తమ ఆధార్ కార్డును తప్పకుండా తీసుకురావాలని తెలిపారు

## శ్రీ సరస్వతి శిశు మందిర్?లో అక్షరాభ్యాస వేడుకలు



కల్వకుర్తి జనవరి 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణం సుభాష్?నగర్?లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 77 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించుకోగా, సుమారు 250 మంది తల్లిదండ్రులు, పోషకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రబంధకారిణి సభ్యురాలు నిర్మల అక్షరాభ్యాసం ప్రాముఖ్యతను తెలియజేసి విద్య ప్రారంభ దశలో సంస్కారాలు, విలువలు ఎంతో అవసరమని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానాచార్యులు సేవకుల రాజు, విద్యత్ సమితి సభ్యులు సూరం తిరుపతి రెడ్డి , దామోదర్ రెడ్డి , ప్రబంధకారిణి సభ్యులు శ్రీ కూన కిశోర్, ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### అంజన్న స్వామిని దర్శించుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం ఊర్కొండ పేట శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన ఈ వేడుకలో భాగంగా శుక్రవారం పూర్ణాహుతి మహోత్సవం కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.స్వామి వారి పూర్ణాహుతి మహోత్సవం అనంతరం, సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలందరి పై స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అలాగే భక్తుల త్రాగు నీటి సౌకర్యం కోసం వాటర్ ప్లాంట్ ను త్వరలో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఆలయ సిబ్బంది మారుతీరావు, వరలక్ష్మి, అర్చకులు దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస శర్మ, ప్రవీణ్ శర్మ, మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## దాతృత్వం చాటుకున్న బొబ్బిళ్ళ మురళి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23

చౌటుప్పల్ మున్సిపల్ లోని 12వ వార్డులోని సిరికొండ రాములమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం అకాలంగా మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి మరణించిన రాములమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచరకుంట్ల శశిధర్ రెడ్డి, అన్నారం బాలయ్య,మాజీ వార్డు సబ్యులు మలిగే యాదయ్య,మొగుధాల మల్లేష్ గౌడ్, బోయ మంకులు, మలిగే నరసింహ, మల్లేష్,బాతరాజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## త్రినిటీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23

చదువుల తల్లి సరస్వతి అమ్మవారి జయంతి సందర్భంగా నిర్వహించే వసంత పంచమి పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని 286 మంది చిన్నారులకు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కిషోర్ శర్మ ఆధ్వర్యంలో గణాలకు అధిపతి గణపతి పూజ మనల్ని రక్షిస్తున్న నవగ్రహాల పూజ చదువుల తల్లి సరస్వతీ పూజ తెల్లని పుష్పాలతో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,సమన్వయకర్తలు మాలిక్, శివరాణి, శ్రీవాణి మంజుల, స్వప్న,నీరజ, జ్యోతి, ప్రీతి,లక్ష్మీ ప్రియ, లవ కుమారి, చందన, సుమలత, స్వరూప భార్గవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల మొత్తం విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆ తల్లి దీవెనలతో విద్యా, మంచి బుద్ధులు, సంస్కారవంతమైన జీవనం గడపాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విగ్రహం చుట్టూ కమలం వీణ ఇతర పుష్పాలను అలంకరణ చేశారు. అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు పలక, బలపం, ప్రసాదం పంచిపెట్టారు..

## కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివేకానంద యువకేంద్ర సభ్యులకు మెమొంటో అందించిన -- ఉప్పల లింగస్వామి

**- వీడం సాయి కిషోర్, రాసాల మధు సాగర్ లను అభినందించిన గ్రామ క్రీడాకారులు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమైక్య ఆధ్వర్యంలో నేతాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వివేకానంద యువకేంద్ర సభ్యులు వీడెం సాయి కిషోర్, రాసాల మధు సాగర్ లకు మెమొంటో అందించిన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామంలోని వివేకానంద యువకేంద్ర క్రీడలను ప్రోత్సహిస్తూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామానికి కబడ్డీ ఆటలో జిల్లాస్థాయి మండల స్థాయిలలో ఎన్నో మెమొటోలు సొంతం చేసుకొని గ్రామానికి పేరు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. నాటి క్రీడాకారుల స్ఫూర్తితో వీడం సాయి కిషోర్, రాసాల మధుసాగర్ లను కబడ్డీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని వారిని కొనియాడారు

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సాధించిన అభయ్ రాజ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23

ఐదు రోజులుగా ఈ నెల 19 నుంచి 23 వరకు సంగారెడ్డి జిల్లాలోని గాడియం పాఠశాలలో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి తదితరులు అభినందించారు.



## రాయికల్ ఉన్నత పాఠశాల లో వైభవంగా సరస్వతీదేవి అర్చన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో నెలకొల్పిన శ్రీ సరస్వతీ దేవి మండపం వద్ద శుక్రవారం దేవికి వివిధ రకాల పువ్వులచే సరస్వతీ దేవి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులచే సరస్వతీ దేవికి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, లక్కాడి రాజరెడ్డి, పి.శ్రీనివాస్, వి.గంగరాజం, రవీందర్, పి. రాజశేఖర్ పి.రమేష్, యండి రాజమహ్మద్, ఎ.పద్మ, జి.తరంగిణి, ఎ.రజిత, యస్.శోభ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రం లో సామూహిక అక్షరాభ్యాసాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున వసంత పంచమి వేడుకల్లో భాగంగా అంగన్వాడి కేంద్రం 3, 4,5,6 కేంద్రాలలో మూడు సంవత్సరాల పిల్లలకి సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి సువర్ణ, కె. సుజాత, ఏ. అనురాధ, ఏ. రమ్య, ఆయమ్మలు, సాయమ్మ, లావణ్య, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సమావేశంలో మేకల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం అహింసతో మాత్రమే కాకుండా సాయుధ పోరాటాల ద్వారానే సాధ్యమైందని, ఆజాద్ హింద్ ఫౌజ్?ను స్థాపించి సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సాధన కోసం పోరాడారని గుర్తు చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. 2014లో తెలంగాణలో ఆవిర్భవించిన జనసేన పార్టీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోందని, పార్టీ విస్తరణలో భాగంగా గ్రామస్థాయి వరకు జనసేనను బలోపేతం చేస్తామని తెలిపారు.గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 150 స్థానాల్లో పోటీ చేసి 50 స్థానాల్లో విజయం సాధించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీ చేయడానికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో అన్ని స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేయనున్నారని, త్వరలోనే అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని అన్నారు.ఇతర పార్టీల నుంచి అనేక మంది నేతలు, కార్యకర్తలు జనసేన పార్టీలో



చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, గ్లాస్ సింబల్?పై జనసేన అభ్యర్థులు ఎన్నికల్లో బరిలోకి దిగనున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో ఊహించినదానికంటే ఎక్కువగా మున్సిపాలిటీల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి?తో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రతీ ఓటరు ఓటు హక్కును వినియోదించుకోవాలి....

**జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఆధ్వర్యంలో కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వి. ప్రశాంతి, ఎ సి పి వెంకట రమణ వివిధ విభాగాలకి చెందిన అధికారులు పాల్గొన్నారు........మియాపూర్ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ శశి రేఖ అధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్స్ సిబ్బంది తో పాటు కలసి ఓటు హక్కు ను వినియోగించాలని తెలిపారు. సర్కిల్ ఆఫీస్ లో వున్నా స్టాఫ్ అందరూ ఈ కార్యక్రమంలో



పాల్గొనీ ప్రతిజ్ఞ చేశారు.........జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో భాగంగా మాదాపూర్ సర్కిల్ -50, జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, అధికారులు, సిబ్బందితో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహణ ఓటర్లు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాలోన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే మాట్లాడుతూ... పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి తప్పని సరిగ్గా ఓటు హక్కు ను వినియోగించాలని ఆయన తెలిపారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా శ్రీ పంచమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23 : వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీ పంచమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. విద్య, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమానికి జ్యోతిష్య జ్ఞానరత్న బ్రహ్మశ్రీ మునిగోటి రమేష్ శర్మ ఆధ్వర్యం వహించి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే, మాతల చే కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తరువాత సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం జరిపి, చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలే శేఖర్ మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సంస్కారాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాలి. అలాంటి లక్ష్యంతోనే ప్రగతి ఉన్నత పాఠశాల ప్రతి సంవత్సరం శ్రీ పంచమి వేడుకలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో జ్ఞానదీప్తిని వెలిగిస్తోంది. సామూహిక అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే కొత్తగా చేరారో వాళ్లకు ఫ్రీ అడ్మిషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె



జయశ్రీ శేఖర్ ,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ శ్రీ పంచమి వేడుకలు అందరిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

**22 భాషల భారీ బ్యానర్?తో వినూత్న అవగాహన ర్యాలీ**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23... హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్?తో నిర్వహించిన వినూత్న అవగాహన ర్యాలీ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర తదితరులు పాల్గొన్నారు. మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది.ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపుఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు.అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నం.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ"గత 14 సంవత్సరాలుగా మా



సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్?ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారు. కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పు ...ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ"ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్?ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల నినాదాలతో ఈ ప్రాంతం మార్మోగింది. ఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ్ మేడారం...... క్లీన్ మేడారం... గ్రీన్ మేడారం అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలోకాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్,జాతీయ యువజన కార్యదర్శి సుమెర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయాప్రసాద్,జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



శంకర్?పల్లి వార్త మిర్రర్ జనవరి 23

శంకర్?పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ యాజమాన్యం సరస్వతీ మాత చిత్రపటానికి పూల పూలమాలలు వేసి, చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం పల్లె వెంకట్, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, కోఆర్డినేటర్స్ స్వామి, వీరమని, పూజ, ఏవో చంద్రశేఖర్ రెడ్డి, డిన్ అజయ్, ఇన్చార్జులు స్వాతి, రాధిక, అనిసా, ఆస్మా, మాలతి తదితరులు ఉన్నారు.

## నూతన మున్సిపల్ కమీషనర్ భాధ్యతలు స్వీకరణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ల బదిలిలో భాగంగా శ్రీ కీర్తి నాగరాజు శుక్రవారం రోజు అనగా తేదీ:23.01.2026 రోజున జగిత్యాల జిల్లా రాయికల్, మున్సిపల్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించినారు.



## నూతన గ్రామ పంచాయితీ గా ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే కు వినతి

## చెర్ల కొండాపూర్ అనుబంధ గ్రామం "పల్లె "గ్రామస్థుల విన్నపం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 23జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ అనుబంధ గ్రామం "పల్లె" గ్రామస్థులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని పార్టీ కార్యాలయంలో కలిసి తమ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయితీ గా ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామ మాజీ సర్పంచ్ అర్మూరి లక్ష్మి నారాయణ, పెద్ద మనిషి దువ్వక నర్సయ్యలు మాట్లాడుతూ చెర్ల కొండాపూర్ గ్రామానికి అనుబంధంగా ఉన్న పల్లెకు గ్రామ పంచాయతీ కి 1 కి.మీ పైగా దూరం ఉన్నదని, దాదాపు 500 మందికి పైగా జనాభా ఉన్న "పల్లె"గ్రామ వాసులు పెన్షన్ దారులు, రేషన్ కోసం, ఇతరత్ర గ్రామ సమస్యల పరిష్కారం కోసం చెర్ల కొండాపూర్ వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నామని, పల్లె ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరినట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామ నాయకులు, మహిళలు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సంఘం ఉప అధ్యక్షులు నారాయణ, క్యాషియర్ పల్లికొండ శివ, మాజీ అధ్యక్షులు నర్సయ్య, రాజేష్, రమేష్, రాజు, రాజయ్య, లింగమూర్తి, చిన్న రాజాం, మహిళా సంగమ్ అధ్యక్షులు నాగలక్ష్మి, రాజేశ్వరి, లావణ్య, మమత, సువర్ణ, రూప, సుజాత, లలిత, పల్లె ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం

## సన్నిధిలో సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ జనవరి 23 శంకర్ పల్లి శంకర్?పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దపు మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనకు అర్చకులు వేదశ్వీరచనం అందజేశారు. ఆలయ ధర్మకర్త వీడియోరావు, ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, డబ్బింగ్ ఆర్టిస్ట్ కృష్ణవేణి, హీరోని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందని తెలిపారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శివాలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేసుకుంటానని పేర్కొన్నారు. కాలభైరవుడి ముందు గల కోరిన కోరికలు తీర్చే రాయిని హీరో సుమన్ దైవ భక్తితో పట్టుకోగానే కుడి వైపు తిరిగింది. భక్తులు, ఆయన అభిమానులు ఒక్కసారిగా సుమన్ ను చూడగానే హీరోతో ఫోటోలు దిగి ముచ్చటపడ్డారు. అన్నదాన సత్రంలో ఆలయ నిర్వాహకులతో కలిసి భోజనం చేసి నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు.



## జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ శాఖ

## మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగోగినేని కృష్ణ తేజ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23

చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు43 వ జన్మదిన వేడుకలు గోగినేని కృష్ణ తేజ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. టపాకాయలు కాల్చి స్విట్స్ పంచడం జరిగింది.ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలి అని భగవంతుడు వారికి ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలి కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్ల పార్వతలు యాదవ్,వర్కల వెంకటేష్ గౌడ్, మారగోని అశోక్ గౌడ్,సిలివేరు రాజు,చెవగోని రమేష్ గౌడ్,యట వేంకటేష్, బొంగు బాదుషా, చెరుకు అశోక్,బోదుల గణేష్, బోదుల సాయి, వాళ్లేటి రామకృష్ణ, పృథ్వి,శరత్,నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



### ఉస్మానియా యూనివర్సిటీ లో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23 .... ....

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అండ్ స్కూల్ ఆఫ్ సీబీఎన్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి నారా.లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఈ సందర్భంగా మొక్కలు నాటారు.తాత కి, తండ్రి కి తగ్గ పరిణితి చెందిన నేత అని,ఏపీ కి నూతన టెక్నాలజీని జోడించి విదేశీ పెట్టుబడులు తీసుకువస్తూన్న నేత అని,విద్యా శాఖ మంత్రి గా అయిన కృషి చొరవ ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తు తెలుగుదేశం కు దిశ దశ అని తలారి.శ్రీనివాసరావు అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు,సీబీఎన్ ఫ్యాన్స్వేమూరి. నరేష్, బి.నాగరాజు, బి.రఘు, యం.శ్రీనివాస్, పి.ప్రణీత్, కె.నరేందర్, కె.కళ్యాణ్, ప్రణీత్, వి.సైదులు, యం.భార్గవ్, డి.రాం తేజ్, డి.శివ కుమార్,బి.వెంకటేష్, టి.నాగరాజు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నీటికి శ్రీకారం: మాదారం గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ**

**- ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



కల్వకుర్తి ఊర్కొండ, జనవరి 23 మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో కొత్త వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాలమూరు ఎంపీ డీకే అరుణ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.ఎంపీ డీకే అరుణ ముందుగా గ్రామానికి చేరగానే, గ్రామస్థులు పూలతో, డీజే ల, నినాదాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రుబ్బన్ కట్ చేసే ప్లాంట్ ను ప్రారంభించారు.ఎంపీ మాట్లాడుతూ..."గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి పునాది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మార్చుతాయి. బీజేపీ ప్రభుత్వ ఎన్నో పథకాల ద్వారా ప్రతి గ్రామంలో కొనసాగుతున్నాయి. మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను, ముద్ర లోన్,అందిస్తుంది.గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. జీ రామ్ జీ పథకం ద్వారా 120 రోజుల పని దినాలను కల్పిస్తుందని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రేవల గ్రామం నుండి పలువురు బిజెపిలోకి ఎంపీ డీకే అరుణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ...

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.....బూరుగు కృష్ణారెడ్డి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 23 చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం అభ్యర్థులు ఉంటారని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న అభ్యర్థులని గెలిపించాలని, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున పార్టీ కార్యాలయంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు నరసింహ అధ్యక్షతన పార్టీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకుని ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్టు తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పడిన నాటినుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం, నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు, నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సమస్యల మీద పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, ప్రజా సమస్యలు మీద ఎలాంటి అవగాహన లేని వారు డబ్బు, మద్యంతో, ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, కార్యవర్గ సభ్యులు దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్, పాల్గొనడం జరిగింది.

# వనిత గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



జనవరి 23 వార్త మిర్రర్ :: వాసవి క్లబ్ ఎంబీఏ వాస ఆర్వి వనిత గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో, శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం దేవరకొండలో వసంత పంచమి సందర్భంగా జ్ఞాన 4 వ సరస్వతి దేవాలయం లో మరియు సరస్వతి శిశు మందిర్ ఆవరణంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడింది ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి చిన్నారులకు వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో పలక బలపం పెన్ను బుక్కు ఎగ్జామ్ ప్యాడ్ తో ఒక కిట్టు తయారు చేసి ఇవ్వబడినది ఇట్టి కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి కోశాధికారి ఆలంపల్లి శిరీష వాసవి క్లబ్ అధ్యక్షులు అతుకూరి ఆంజనేయులు కార్యదర్శి బెల్లిదే రవీందర్ కోశాధికారి పందిరి వెంకన్న వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్ కార్యదర్శి దొడ్డి సుధాకర్ కోశాధికారి కార్నటి జనార్ధన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దొడ్డి వెంకటేశ్వర్లు వాసా వెంకటేశ్వర్లు కుంచకూరి సంధ్య వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త సావిత్రి సుబ్బారావు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ నీల సంజీవ కుమార్ అల్లంపల్లి పద్మ హరిత శాంత సంధ్య కల్పన శోభ తదితరులు పాల్గొన్నారు.

# మాణికేశ్వరీనగర్ బస్?స్టాప్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23 ....జాతీయ రోడ్డు భద్రతా మాసం మరియు "అరైవ్ అలైవ్" ప్రచార కార్యక్రమంలో భాగంగా, ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్?హెచ్?ఓ మరియు సిబ్బంది మాణికేశ్వరీనగర్ బస్?స్టాప్ ప్రాంతంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులతో పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించి, హెల్మెట్?లు, సీట్?బెల్ట్?ల వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీబ్రా క్రాసింగ్?లను వినియోగించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు.అలాగే ఫుట్?పాత్?లపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించవద్దని సూచించారు. ఫుట్?పాత్?లపై ఆక్రమణల వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడం, ప్రమాదాలు చోటు చేసుకోవడం, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 50 మంది చిన్న వ్యాపారులు, పాదచారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు.

# నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెదేపా శ్రేణులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 23 ....ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో తెదేపా సికింద్రాబాద్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్?లో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా నారా లోకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఐటీ, విద్యా రంగాల్లో అందిస్తున్న సేవలను కొనియాడారు. యువతకు ఆయన ఆదర్శప్రాయ నాయకుడని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూనతో పాటు పోల్కంపల్లి అశోక్, పరిటాల విజయకుమార్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, వెంకటస్వామి, మురళి, శేషిరేఖ, చంధర్ ముదిరాజ్, చంద్రమోహన్, జయప్రకాశ్, సరస్వతి, గంగాధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సజ్జనార్ నోటీసులు..

# ఆధారాలివ్వకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరిక

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సిట్ చీఫ్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. తనపై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి రెండు రోజుల్లో ఆధారాలు సమర్పించాలని కోరుతూ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం ప్రవీణ్ కుమార్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. సజ్జనార్‌పై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయన నేతృత్వంలోని సిట్ విచారణ సరికాదని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. సజ్జనార్‌పై ఉన్న కేసుల విచారణకు మరో సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను సజ్జనార్ తీవ్రంగా ఖండించారు. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు పరువుకు నష్టం కలిగించేలా, బాధ్యతారహితంగా, తప్పుదోవ



పట్టించేలా ఉన్నాయని నోటీసులో పేర్కొన్నారు. "ఈ తప్పుడు ఆరోపణల ద్వారా సిట్, దాని చీఫ్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, చట్టబద్ధమైన విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేశారు. దర్యాప్తు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని సజ్జనార్ తెలిపారు. తనపై ఉన్నాయని ఆరోపిస్తున్న ఏడు క్రిమినల్ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను నోటీసు అందిన రెండు రోజుల్లోగా సమర్పించాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా స్పందించకపోతే, పరువు నష్టం దావాతో పాటు సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు, జర్నలిస్టులతో పాటు పలువురి ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.